ఆంధ్రజ్యోతి HANUMAKONDA CITY

గురువారం 1 డిసెంబరు 2022

హనుమకొండ సిటీ

● హనుమకొండ ● కాజీపేట ● హసన్‌పర్తి ● ఐనవోలు ● ధర్మసాగర్ ● వేలేరు





# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ధర్మసాగర్, నవంబరు 30 : స్విమ్మింగ్, చెకుముకి టాలెంట్ టెస్టుపోటీల్లో ఢిల్లీ పబ్లి క్స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్టు ప్రిన్సిపాల్ మంజు పిళ్లై బుధవారం తెలిపారు. ఈ నెల 27, 28న రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ స్విమ్మింగ్ పోటీలు సికింద్రాబాద్‌లో జరిగాయి. ఈ పోటీల్లో డీపీఎస్‌కు చెందిన ప్లస్ వన్ విద్యార్థి పి.విశ్వంత్ పటేల్ గెలుపొంది డిసెంబరు 27 నుంచి కేరళలో జరిగే జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. చెకుముకి సంబరాల్లో భాగంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ధర్మసాగర్‌లో నిర్వహించిన పోటీలలో డీపీఎస్ విద్యార్థులు అన్వేశ్‌సింగ్, ఎల్.అక్షర, బి.వైష్ణవి, కృష్ణ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.